# చిట్టి కథ

- జెన్



## భరోసా

నేనేం కోటీశ్వరురాల్ని కాదు.
కానీ, నా పిల్లల్ని
ప్రపంచంలోనే
అత్యుత్తమ
చైల్డ్ కేర్ సెంటర్‌లో వదిలాను.
అమ్మానాన్నలు
నాతోనే ఉంటారు.



## బావ

పదేండ్ల క్రితం అతను
రాసిన ప్రేమలేఖకు
పూర్వ విద్యార్థుల సమావేశంలో
జవాబు ఇచ్చిందామె.
భర్తను చూపిస్తూ..
'ఈయన మా ఆయన. నా బావ.
పుట్టినప్పుడే ఖాయం చేశారు'



## భయం

'శవాల్ని చూస్తే భయమేయదా?
దెయ్యాలు అవుతాయేమో'
అడిగాడు కాపరిని.
'చచ్చినోళ్ల కంటే బతికినోళ్లే
ప్రమాదం సారూ.
వాళ్లంటేనే నాకు భయం'
జవాబిచ్చాడు కాపరి.



## మరణం

'సారీ.. ఇంకో ఆరు నెలల్లో
మీరు మరణిస్తారు'
రిపోర్ట్స్ చూసి చెప్పాడు డాక్టర్.
వెంటనే ఆ రోగి
'ఆరు నెలల్లో ప్రపంచ యాత్ర'
ప్యాకేజీ బుక్ చేసుకున్నాడు.



## ముద్దు

'నేను ముద్దు పెట్టుకున్నప్పుడు
కళ్లెందుకు మూసుకుంటావ్?'.
'కళ్లు మూసుకుంటేనే..
మనసు తెరుచుకుంటుంది డియర్'.